క్లుప్తంగా

నిధులు మంజూరు చేయాలి


ఎమ్మెల్యే సత్యంను సన్మానిస్తున్న నాయకులు

మల్యాల: లంబాడిపల్లి గ్రామంలోని మార్కండేయ పద్మశాలీ సేవాసంఘం భవన నిర్మాణం కోసం రూ.10లక్షల నిధులు మంజూరు చేయాలని గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు పద్మశాలీ సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ నాయకుడు మిల్కూరి గంగారెడ్డి, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు వేముల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పెంట రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: తక్కళ్లపెల్లి గ్రామానికి చెందిన పద్మశాలీ సంఘం సభ్యులు గురువారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కరీంనగర్‌లో కలిశారు. పద్మశాలీ సంఘం భవనం కోసం, సీసీ రోడ్ల నిర్మాణాలకు నిధులివ్వాలని వినతిపత్రం ఇచ్చారు.

జీవన్‌రెడ్డిని కలిసిన స్వర్ణకార సంఘం ప్రతినిధులు

జగిత్యాలటౌన్: నూతనంగా ఎన్నికైన స్వర్ణకార సంఘం ప్రతినిధులు మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని గురువారం ఆయన నివాసం ఇందిరాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. మూగల మారుతి, శ్రీపాద సంతోష్ ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన తహసీల్దార్

జగిత్యాల: ఇటీవల మెట్‌పల్లి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన నీత కలెక్టర్ సత్యప్రసాద్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఉపాధ్యాయురాలి సర్దుబాటుపై ఆగ్రహం


నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

మల్లాపూర్: సర్దుబాటు(వర్క్ అడ్జస్ట్‌మెంట్) పేరుతో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలిని వేరే గ్రామానికి బదిలీ చేయడంపై రేగుంట గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. గురువారం పాఠశాల వద్దకెళ్లి ఆందోళన చేపట్టారు. వారు మాట్లాడుతూ.. గ్రామంలో ఏప్రిల్ నెలలో ఉపాధ్యాయులు చేపట్టిన ముందస్తు బడిబాటతో పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయన్నారు. ప్రీప్రైమరీలో 19 మంది విద్యార్థులతో పాఠశాలలో మొత్తం 142 మంది ఉన్నారని అన్నారు. విద్యాశాఖ చేపట్టిన ఉపాధ్యాయుల సర్దుబాటులో భాగంగా రేగుంట పాఠశాల ఉపాధ్యాయురాలిని మా గ్రామానికి కంటే తక్కువ విద్యార్థులున్న పాఠశాలకు బదిలీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గనవేని మల్లేశ్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. డీఈవో, ఎంఈవోతో మాట్లాడిన ఎమ్మెల్యే.. సర్దుబాటును నిలిపివేయడంతో నిరసనను విరమించారు.

నేటి నుంచి అవగాహన సదస్సు

జగిత్యాల: ఇన్‌స్పైర్ అవార్డ్స్ 2025 ఆన్‌లైన్ నామినేషన్లపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు డీఈవో రాము తెలిపారు. శుక్రవారం ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు జగిత్యాల డివిజన్‌లోని ప్రభుత్వ జిల్లాపరిషత్, కేజీబీవీ, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు, మధ్యాహ్నం 1 నుంచి 4 గంటల వరకు జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు, శనివారం కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్‌లోని ప్రభుత్వ జిల్లా పరిషత్, కేజీబీవీ, రెసిడెన్షియల్ సైన్స్, గణిత ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు ఉంటుందన్నారు. జిల్లా కేంద్రంలోని టీచర్స్ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ ఉన్నారు.

డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలి

మల్లాపూర్: సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు బబ్బూరి రాజేందర్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యలయంలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో శశికుమార్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఉత్కం నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

కోరుట్ల రూరల్: ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంపీడీవో ఓదెల రామకృష్ణ అన్నారు. మాదాపూర్ గ్రామంలో గురువారం వన మహోత్సవం నిర్వహించారు. గ్రామంలో పలుచోట్ల మొక్కలు నాటారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

అడ్వయిజరీ బోర్డు సభ్యుడిపై దాడి సరికాదు

కోరుట్ల రూరల్: ఎన్‌ఆర్‌ఐ అడ్వయిజరీ బోర్డు సభ్యుడు నంగి నరేందర్‌రెడ్డిపై మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అనుచరులు దాడి చేయడం సరికాదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు.

అధికారులకు 'మధ్యాహ్న' తనిఖీ బాధ్యత

- మెనూ ప్రకారం భోజనం వడ్డించేలా చర్యలు
- ఒక్కొక్కరికి 3, 4 గ్రామాలు


సిరికొండలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భోజనం పరిశీలిస్తున్న ఏపీఎం నరహరి

కథలాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పక్కాగా అమలయ్యేలా విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే మధ్యాహ్న భోజన నిర్వాహకులు, హెచ్‌ఎంలకు వేసవి కాలంలో ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చారు. పరిసరాల పరిశుభ్రత, వంటలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసే బాధ్యతలు మండలస్థాయి అధికారులకు అప్పగించారు. ఒక్కో అధికారి 3, 4 గ్రామాల్లోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

46 పాఠశాలలు..

మండలంలో 19 గ్రామాలున్నాయి. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు 30, ప్రాథమికోన్నత పాఠశాలలు 4, జెడ్పీ హైస్కూళ్లు 10, ఒక మోడల్ స్కూల్, ఒక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం ఉన్నాయి. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ కచ్చితంగా అమలు చేయాలని, నాణ్యమైన భోజనం అందించేలా తనిఖీల బాధ్యత వివిధ శాఖల మండలస్థాయి అధికారులకు అప్పగించారు. ప్రతీ శుక్రవారం అధికారులు తనిఖీ చేసి ఫొటోలను ఉన్నతాధికారులకు పంపించాల్సి ఉంటుంది. నాణ్యత లేకుంటే నివేదికను ఉన్నతాధికారులకు పంపించాలి. మండలంలో తహసీల్దార్, ఎంపీడీవో, డిప్యూటీ తహసీల్దార్, ఎంపీవో, ఎంఈవో, ఏవో, ఏపీఎం, ఆర్‌ఐ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లకు ఐదు పాఠశాలల చొప్పున తనిఖీల బాధ్యతలు అప్పగించారు.

నాణ్యమైన భోజనం అందించాలన్నదే లక్ష్యం



విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలన్నది లక్ష్యం. ఇందుకోసం మండలస్థాయి అధికారులు తమకు కేటాయించిన పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ చేయాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాలల్లోని వంటగదుల్లో పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం తయారీకి ఉపయోగించే వస్తువులు నాణ్యమైనవి వాడుతున్నారా లేదా అని పరిశీలిస్తారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు విద్యార్థులకు రుచికరమైన భోజనమందించాలి.
– లోకిని శ్రీనివాస్, ఎంఈవో, కథలాపూర్



సారంగాపూర్: లక్ష్మీదేవిపల్లి శివారు గ్రామం నాయికపుగూడెం సారంగాపూర్ నుంచి జగిత్యాల వెళ్లే ఆర్‌అండ్‌బీ ప్రధాన రోడ్డును ఆనుకొని ఉంటుంది. రోడ్డుకిరువైపులా కొన్ని ఇళ్లు అటు, కొన్ని ఇటు ఉంటాయి. రోడ్డు రోజంతా భారీ, చిన్న వాహనాలతో రద్దీగా ఉంటుంది. వేగంగా వచ్చే వాహనాలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోడ్డుపై స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
రాజేందర్, ఏఈ, ఆర్‌అండ్‌బీ, సెల్ నం.: 7702353270

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

నాటుసారా విక్రయించినా, తయారు చేసినా చర్యలు


జరిమానా రశీదును సీఐకి అప్పగిస్తున్న లక్ష్మి

జగిత్యాలక్రైం: నాటుసారా విక్రయించినా, తయారు చేసినా చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ సర్వేశ్వర్ అన్నారు. గురువారం ఎక్సైజ్ కార్యాలయంలో తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసిన ముస్కు లక్ష్మి బైండోవర్‌ను ఉల్లంఘించగా రూ.25వేల జరిమానా విధించారు. ఆ రశీదును సీఐకి అందజేశారు. జగిత్యాల అర్బన్ మండలం ఇందిరనగర్‌కాలనీలో ముస్కు లక్ష్మి నాటుసారా అమ్ముతూ పట్టుబడింది. ఆమెపై కేసు నమోదు చేసి జగిత్యాల అర్బన్ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఆమె మళ్లీ బైండోవర్‌ను ఉల్లంఘించి గుడుంబా విక్రయించగా.. ఎక్సైజ్ పోలీసులు గురువారం ఆమెను పట్టుకొని జగిత్యాల అర్బన్ తహసీల్దార్ రాంమోహన్ ఎదుట ప్రవేశపెట్టారు. ఆమెకు రూ.25వేల జరిమానా విధించారు. జరిమానా కట్టిన లక్ష్మి రశీదును సీఐకి అందజేశారు.

పేకాట స్థావరంపై దాడి

కోరుట్ల రూరల్: నాగులపేట శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ పక్కన పేకాట స్థావరంపై సీసీఎస్, కోరుట్ల పోలీసులు గురువారం సాయంత్రం దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. మరో వ్యక్తి పారిపోయాడన్నారు. వారి వద్ద రూ.3,690 నగదు, ఏడు సెల్‌ఫోన్లు, 6 బైకులు సీజ్ చేసి 8 మందిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

నాచుపల్లిలో అడిషనల్ కలెక్టర్ పర్యటన


ఇందిరమ్మ ఇల్లు పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ లత

కొడిమ్యాల: నాచుపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు, పాఠశాలలు, పల్లె దవాఖానను అడిషనల్ కలెక్టర్ లత పరిశీలించారు. శానిటేషన్ పనులను పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డీపీవో మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న జెడ్పీ సీఈవో

కోరుట్ల రూరల్: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి జెడ్పీ సీఈవో గౌతమ్‌రెడ్డి గురువారం భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు చేసుకోవాలని, త్వరితగతిన పనులు పూర్తి చేసుకుంటూ ప్రభుత్వం ఇచ్చే బిల్లులు పొందాలన్నారు. ఎంపీడీవో ఓదెల రామకృష్ణ, హౌసింగ్ డీఈ భాస్కర్, ఏఈ నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్ పత్రాలు అందజేత


ప్రొసీడింగ్ పత్రాలు అందజేసిన మున్సిపల్ కమిషనర్

రాయికల్: బల్దియాలోని 144 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గురువారం గుడేటి కాపు సంఘ భవనంలో ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. కమిషనర్ మనోహర్‌గౌడ్, మేనేజర్ వెంకట్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోర హన్మండ్లు, మాజీ వైస్ చైర్మన్ రమాదేవి, కోఆప్షన్ సభ్యుడు మహేందర్‌బాబు పాల్గొన్నారు.

సారంగాపూర్: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అందజేశారు. ఎంపీడీవో గంగాధర్, ఎంపీవో సలీం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్: ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మంజూరు చేయించిన ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను మండలంలోని అన్ని గ్రామాల లబ్ధిదారులకు శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు పట్టణంలోని కావేరి గార్డెన్స్‌లో ఎమ్మెల్యే అందజేయనున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభించాలి

సారంగాపూర్: ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డీపీవో మదన్‌మోహన్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశమయ్యారు. మండలంలోని 18 గ్రామాలకు 446 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. గ్రామాల్లో శానిటేషన్ విషయంలో కార్యదర్శులు నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఎంపీవో సలీం, ఈజీఎస్ ఏపీవో శ్రీలత పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సన్మానం


నర్సయ్యను సన్మానిస్తున్న నాయకులు

రాయికల్: ఇటిక్యాల గ్రామానికి చెందిన బిట్ల నర్సయ్య జగిత్యాల సీనియర్ సివిల్ జడ్జి కమ్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. గురువారం గ్రామ సేవాసమితి అంబేడ్కర్ సంఘాల ఆధ్వర్యంలో నర్సయ్యను సన్మానించారు.

రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం న్యాయవాదులైన కొత్తపల్లి రంజిత్, రాజేందర్, నిఖిల్, మల్లేశ్, లక్ష్మిని సన్మానించారు. చార్టెడ్ ప్రెసిడెంట్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోర హన్మండ్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపల్లి రంజిత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బోడుగం అంజిరెడ్డి, కోశాధికారి బెక్కం తిరుపతి, ఉపాధ్యక్షుడు వాసం స్వామి, సూర్యంరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ వేడుకలు

కథలాపూర్: కలిగోట గ్రామానికి అనుబంధమైన గిరిజనతండాలో తీజ్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గిరిజనులు సంప్రదాయ పద్ధతిలో ఆటపాటలతో సందడి చేశారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమనేని వికాశ్‌రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు గోపి, మండలాధ్యక్షుడు మల్యాల మారుతి, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, ఆరె శివ, వెంకటేశ్వర్‌రావు, వినోద్‌రెడ్డి, శ్రీనివాస్, మహేశ్, ప్రతాప్ పాల్గొన్నారు.

రూ.6వేల పెన్షన్ అందజేయాలి

జగిత్యాలరూరల్: రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు రూ.6వేల పెన్షన్ అందజేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి సతీశ్ అన్నారు. గురువారం జాబితాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు నక్క సతీశ్‌మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల సమావేశం నిర్వహించారు. మాజీ సర్పంచ్ నీలం లక్ష్మి, నియోజకవర్గ కోఇన్‌చార్జి పోడెటి సునీల్, వికలాంగులు నీలం అరుణ్, నీలం సంజీవ్ పాల్గొన్నారు.

దివ్యాంగుల మహాగర్జనకు తరలిరండి

కథలాపూర్: దివ్యాంగుల మహాగర్జన సన్నాహక సమావేశం జగిత్యాలలో ఈనెల 27న నిర్వహిస్తున్నామని, దివ్యాంగులు, ఎమ్మార్పీఎస్ నాయకులు అధికసంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్‌పల్లి లక్ష్మణ్ కోరారు. గురువారం కథలాపూర్‌లో దివ్యాంగులతో కలిసి మాట్లాడారు. నాయకులు కాశవత్తుల లక్ష్మీరాజం, మారంపెల్లి వినోద్, కంటె రాజం, నోముల రాజారెడ్డి, కోనయ్య, వెంకటి, మణివర్ధన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత


నగదు అందిస్తున్న స్థానికులు

మల్యాల: మండల కేంద్రానికి చెందిన పొన్నం మనోజ్‌గౌడ్ మే 12న పోలాండ్ దేశంలో కారు ప్రమాదంలో మృతిచెందగా.. అక్కడి తెలుగువారి యూరోపియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గడుగు గంగనర్సయ్య, సాగర్, రాయనవేణి అశోక్, గడుగు రమేశ్, ఆకుల శ్రీనివాస్, మల్యాల సుమన్ విరాళాలుగా రూ.1,56,820 సేకరించారు. గురువారం మండల కేంద్రానికి చెందిన దొంతరవేణి శేఖర్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందజేశారు. కీసరి గణేశ్, గడుగు రవి, ఆకుల సుమలత, వంగలి శ్రీనివాస్, నీలం నారాయణ పాల్గొన్నారు.

ధర్మపురి: దమ్మన్నపేట గ్రామానికి చెందిన దూడ సతీశ్ దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. భార్య మృతిచెందగా.. సతీశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అదే గ్రామానికి చెందిన దూడ రాజన్న రోడ్డు ప్రమాదంలో గాయపడి కోమల్లోకి వెళ్లాడు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దామెర సుధాకర్ రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

టై, బెల్టులు అందజేత

కథలాపూర్: దుంపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఎన్‌ఆర్‌ఐ జెల్ల శంకర్ టై, బెల్టులు గురువారం అందించారు. విద్యార్థులు కార్పొరేట్ స్థాయి విద్యార్థుల్లా ఉండాలని అందించినట్లు ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

వెల్గటూర్: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామ్‌సుధాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని 8 పాఠశాలల్లో తన తల్లి పేరు మీద దామెర జయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.

నాయకుల ఔదార్యం

రాయికల్: అల్లీపూర్ గ్రామంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో వర్షపు నీరు నిలిచి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రధానోపాధ్యాయుడు గ్రామ నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. గురువారం మాజీ ఎంపీటీసీ మోర విజయలక్ష్మి, వెంకటేశ్, ఎర్రవేని రవి, ఎంబారి వెంకటేశ్, ఎర్రవేని లక్ష్మణ్ స్పందించి మొరం పోయించి చదును చేయించారు.

సేఫ్టీ కిట్లు అందజేత

మెట్‌పల్లి: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం నమస్తే డే కార్యక్రమం నిర్వహించారు. పారిశుధ్య కార్మికులకు కమిషనర్ మోహన్ సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు.

హిందూ యువసేన అధ్యక్షుడిగా వెంకటేశ్

కథలాపూర్: సిరికొండ గ్రామంలో హిందూ యువసేన అధ్యక్షుడిగా ముంజ వెంకటేశ్ ఎన్నికైనట్లు సంఘం సభ్యులు గురువారం తెలిపారు. గౌరవాధ్యక్షుడిగా శేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా రాధారపు వెంకటేశ్, నిమ్మ రూపేశ్, లీగల్ అడ్వయిజర్‌గా బద్రి సృజన్, కోశాధికారిగా అనిల్ ఎన్నికయ్యారు.

ఇసుక ట్రాక్టర్, టిప్పర్ పట్టివేత

ఇబ్రహీంపట్నం: అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్‌తోపాటు ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై అనిల్ తెలిపారు. వర్షకొండ నుంచి మండల కేంద్రానికి అక్రమంగా ఇసుకతో వస్తున్న టిప్పర్‌ను.. అలాగే మల్లాపూర్ మండలం మొగిలిపేట నుంచి ఇబ్రహీంపట్నం మండలం ఫకీర్‌కొండాపూర్ వైపు ఇసుకతో వస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నామని, కేసు నమోదు చేసి టిప్పర్, ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించామని ఎస్సై పేర్కొన్నారు.

కెపాసిటర్లు బిగించుకోవాలి

ధర్మపురి: విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు బిగించుకుంటే లోవోల్టేజీ సమస్య ఉండదని ఏడీఈ సిందూర్‌శర్మ అన్నారు. పొలం బాట కార్యక్రమంలో భాగంగా సీఎండీ ఆదేశాల మేరకు దొంతాపూర్ గ్రామంలో గురువారం రైతులకు విద్యుత్ ప్రమాదాలు, కెపాసిటర్లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

గోరింటాకు సంబరాలు


గోరింటాకు వేడుకల్లో మహిళలు

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో ఆషాఢ మాసం గోరింటాకు సంబరాలు కన్నుల పండువగా నిర్వహించారు. కళాశాలలో ఉన్న మొక్కల నుంచి ఆకులను విద్యార్థినులు సేకరించి మైదాకు అలంకరించుకున్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చంద్రయ్య మాట్లాడుతూ.. గోరింటాకుతో అనేక ఉపయోగాలున్నాయన్నారు. హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ నీరజ మాట్లాడుతూ.. ఔషధ గుణాలున్న దీన్ని అందరూ పెట్టుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సంగీతరాణి, సుజాత, వాసవి, వరప్రసాద్, జమున, జ్యోత్స్న పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన


మురుగు కాలువ పరిశీలిస్తున్న కమిషనర్

కోరుట్ల రూరల్: పట్టణంలో ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యాచరణ, ప్రణాళికలో భాగంగా పలు వార్డుల్లో పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ రవీందర్ గురువారం పరిశీలించారు. తడి, పొడి, హానికర చెత్త వేరు చేసి మున్సిపల్ బండికివ్వాలని ప్రజలకు సూచించారు. మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను జేసీబీతో తొలగించారు. రోడ్లకిరువైపులా పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు తొలగించారు. ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

మారెమ్మ తల్లికి పూజలు



మల్లాపూర్: మారెమ్మ తల్లి.. సల్లంగా చూడమ్మ అంటూ మల్లాపూర్ గ్రామస్తులు వేడుకున్నారు. గురువారం మండల కేంద్రంలో గ్రామ దేవత మారెమ్మ తల్లికి మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ జెడ్పీటీసీలు ఎలాల జలపతిరెడ్డి, సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, నాయకులు బద్దం సోమరెడ్డి, కొమ్ముల జీవన్‌రెడ్డి, క్యాతం సురేశ్‌రెడ్డి, నల్ల నారాయరెడ్డి, క్యాతం శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

గమ్యం చేరేవరకు శ్రమించాలి

మల్లాపూర్: విద్యార్థులు గమ్యం చేరేవరకు తీవ్రంగా శ్రమించాలని ప్రముఖ సామాజిక కార్యకర్త గణపతి విష్ణువర్ధన్‌రాజు అన్నారు. ట్రిపుల్‌ఐటీ సీటు సాధించిన మధురిమను గురువారం చిట్టాపూర్‌లో గ్రామస్తులతో కలిసి ఆయన సన్మానించారు. కట్కం జనార్దన్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

రాయికల్: ఇటిక్యాల గ్రామంలోని మోడల్ స్కూల్‌లో పదోతరగతి చదివిన శివరాణి బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు గురువారం ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్ తెలిపారు.

బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ విడుదల చేయాలి



సభ్యత్వం అందిస్తున్న అమర్‌నాథ్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం గోధూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2025 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. చిన్నయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ఈగ శ్రీధర్‌కుమార్, అశోక్, వెంకటేశ్వర్‌రావు, శివకళ్యాణ్, రాజ్‌కుమార్, విశాల్, రాజేశ్ పాల్గొన్నారు.

సారంగాపూర్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పీఆర్‌టీయు(టీఎస్)తోనే సాధ్యమవుతుందని బీర్‌పూర్ మండల అధ్యక్షుడు కుమార్ సంగ అన్నారు. గురువారం బీర్‌పూర్ మండలంలోని పలు గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు నిర్వహించారు. పెరిమం జునాథ్, కొలిచాల సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వెల్గటూర్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూటీఎస్ సంఘం ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చింతపండు నర్సింగం, శ్రీదర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వివిధ పాఠశాలల్లో 2025 సంవత్సరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

సమస్యలు పరిష్కరించాలి



జగిత్యాల: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు సీనియర్ సిటిజన్స్ వినతిపత్రం అందజేశారు. సీనియర్ సిటిజన్స్ హక్కులకు భంగం కలిగిస్తున్న జీవో నంబరు 40ని రద్దు చేయాలని, రూ.కోటి నిధులు మంజూరైన వృద్ధాశ్రమాన్ని వెంటనే నిర్మించేలా చూడాలని కోరారు. హరి అశోక్‌కుమార్, యాకూబ్, ప్రకాశ్‌రావు, జాఫర్, కరుణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

జగిత్యాల: మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర డిగ్రీ కళాశాలల సంఘం ప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ, శాతవాహన యూనివర్సిటీ డిగ్రీ కళాశాలల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీపాద నరేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌లపై మంత్రి దృష్టికి తీసుకెళ్లగా.. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి విడుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.